క్లుప్తంగా

నేడు మూలగుంటపాడు-2లో వై ఏపీ నీడ్స్ జగన్

సింగరాయకొండ: మండలంలోని మూలగుంటపాడు-2 గ్రామ సచివాలయంలో మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ షేక్ జమీఉల్లా తెలిపారు. అలాగే కొండపి మండలంలోని కె.ఉప్పలపాడు గ్రామంలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ రమణమూర్తి తెలిపారు. అధికారులు, గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొనాలని సూచించారు.

ఆర్డీఓ స్పందనకు 14 అర్జీలు

కనిగిరి రూరల్: స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 14 వినతులు వచ్చాయి. కనిగిరి మండలం నుంచి 4 అర్జీలు, మర్రిపూడి 1, వెలిగండ్ల 3, కురిచేడు 1, పామూరు 2, కొనకనమిట్ల 1, దొనకొండ 1, హెచ్ఎంపాడు 1 అర్జీలను బాధితులు ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్వికు అందచేశారు. ఈ మేరకు అర్జీలను పరిశీలించిన ఆర్డీఓ పి. జాన్‌ఇర్వి తక్షణ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఏఓ బసిరెడ్డి జయవర్ధన్‌రెడ్డి, తహసీల్దార్లు, స్పందన అధికారి రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి ప్రణాళిక గ్రామసభ

వెలిగండ్ల: వచ్చే ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో చేపట్టనున్న పనులను ముందుగా గుర్తించాలని టీఏ మనోహర్ అన్నారు. మండలంలోని గుడిపాటిపల్లిలో సోమవారం ఉపాధి పనుల ప్రణాళిక తయారు గురించి ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీఏ మనోహర్ మాట్లాడుతూ గ్రామం అభివృద్ధి కోసం చేపట్టే పనులు గురించి ముందుగా తెలియ చేయాలన్నారు. తయారు చేసిన ప్రణాళిక ప్రకారమే పనులు మంజూరవుతాయన్నారు. గ్రామం చిత్ర పటాన్ని రోడ్డుపై చిత్రీకరించి వాటి గురించి ప్రజలకు వివరించారు. ఎంపీటీసీ పాపాబత్తుని నాగేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దుర్వినియోగమైన నిధులు తిరిగి చెల్లించాలి

● తహసీల్దార్ హరిబాబు

మర్రిపూడి: మండలంలోని 21 పంచాయతీల పరిధిలో దుర్వినియోగమైన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు తిరిగి చెల్లించాలని తహసీల్దార్ హరిబాబు సోమవారం ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. 113 మంది సిబ్బంది గతంలో రూ.7,85,147 నిధులు దుర్వినియోగం చేసినట్లు సామాజిక తనిఖీ సిబ్బంది నిర్ధారించారని పేర్కొన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ రికవరీ యాక్ట్ 1864 ప్రకారం బకాయిలు వసూలు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే అపరాధులకు నోటీసులు జారీ చేశామని పేర్కొన్నారు. నోటీసులు అందిన 7 రోజుల్లోగా దుర్వినియోగమైన సొమ్మును ప్రాజెక్ట్ మేనేజర్, డ్వామా ఒంగోలు పేరున డీడీ తీసి తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలని స్పష్టం చేశారు. లేదంటే రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం వారి చరస్థిరాస్తులను జప్తు చేస్తామని హెచ్చరించారు.

భైరవకోనలో చింతలచెరువు పూజలు



పూజలు చేస్తున్న రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోనను కార్తీక సోమవారం సందర్భంగా రాష్ట్ర రెడ్డికార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా జలపాతాన్ని దర్శించి అనంతరం త్రిముఖదుర్గాదేవి, కాలభైరవ, నగరేశ్వర, భర్గలేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, నాయకులు మూలె గోపాల్‌రెడ్డి, మురళియాదవ్, అంజి, రామసత్యం పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ పోటీల్లో సత్తా

పామూరు: కర్నూలులో ఈనెల 16 నుండి నాలుగురోజులపాటు జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో పామూరు కేజీబీవీ విద్యార్థినులు సత్తాచాటారు. స్థానిక కేజీబీవిలో సోమవారం ఎస్‌వో కటకం సజన అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ అండర్-19 హ్యాండ్‌బాల్ విభాగంలో ఫైనల్‌మ్యాచ్‌లో పశ్చిమగోదావరి, ప్రకాశం జట్లు తలపడగా ప్రకాశం జట్టు రన్నర్స్‌గా నిలిచిందన్నారు. జట్టులో విశేషప్రతిభ కనబరిచిన ద్యార్థినులు కే.హేమలత, బి.అనుష్క, వై.శ్రావంతి, ఎం మానసలను ఎస్ఓ, పీడీ, ఉపాధ్యాయులు అభినందించారు.

బైక్‌ను ఢీకొన్న గుర్తుతెలియని కారు

పామూరు: గుర్తుతెలియని కారు మోటార్‌బైక్‌ను ఢీకొన్న ఘటన మండలంలోని రావిగుంటపల్లె సమీపంలో చోటుచేసుకోగా మోటార్‌సైక్లిస్టు రాజేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేష్‌యాదవ్ తెలిపారు.

రాష్ట్రంలో సంక్షేమ పాలన



జెండా ఆవిష్కరణలో చైర్మన్ గఫార్, నాయకులు



కొట్టాలపల్లిలో బోర్డు ఆవిష్కరిస్తున్న నేతలు



తూర్పునాయుడుపాలెంలో మాట్లాడుతున్న ఎంపీపీ కోటేశ్వరమ్మ



మూలగుంటపాడులో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రవికుమార్‌రెడ్డి

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతుందని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 5వ సచివాలయంలోని 8,9 వార్డుల్లో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం కౌన్సిలర్లు షఫీ జాస్మిన్, ఛిఙ్పురపు మాధవి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ నవరత్నాల పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ లబ్ధి జరిగినట్లు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్, వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీ కృష్ణ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నట్లు చెప్పారు. తొలుత సంక్షేమ పథకాల డిస్‌ప్లేను, జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమిషనర్ డీవీఎస్ నారాయణరావు, పార్టీ యూత్ అధ్యక్షుడు డాక్టర్ రసూల్, కౌన్సిలర్లు దేవకి రాజీవ్, షఫీ ఆజాద్, దాసరి మురళీ, నాగూర్ వలి, రహిమాన్, తిరుపతయ్య, నాగూర్‌బీ, భారతీ, నజీరా, నాయకులు పాల్గొన్నారు.

వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంతో పాటు, ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో వలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు భాగస్వామ్యులు కావాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 8వ సచివాలయంలో అడ్మిన్ అధ్యక్షతన వలంటీర్లకు, గృహ సారథులు, కన్వీనర్లకు సమావేశం నిర్వహించారు. కౌన్సిలర్ సయ్యద్ రిజ్వాన ఖాలక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రంలో సంక్షేమ రాజ్య పాలన కొనసాగుతుందని మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి అన్నారు. మండల పరిధిలోని పెద్దగొల్లపల్లి సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు తీతంగా కులం, మతం చూడకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న 33 సంక్షేమ పథకాలు ఆవిష్కరించారు. కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, ఎంపీడీఓ కె.లలిత, సచివాలయ గ హ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సర్పంచ్ నక్కా అరుణ, ఈఓఆర్డీ షేక్ షరీఫ్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచాయని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి అన్నారు. కొట్టాలపల్లి గ్రామ సచివాలయంలో సోమవారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు వై నాగూర్‌యాదవ్ మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అర్హతే ప్రమాణంగా, సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసిన ఏకైక సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సింగిల్‌విండో చైర్మెన్ కాకర్ల వెంకటేశ్వర్లు, చొడవరం సర్పంచ్ యెలిక నరేంద్ర, వైఎస్సార్ సీపీ మండల నాయకులు వై నాగూర్‌యాదవ్, రామన భాస్కర్‌రెడ్డి, యెలికె నారాయణ, కె.వెంకట్రామయ్య పాల్గొన్నారు.

టంగుటూరు: మండలంలోని తూర్పునాయుడుపాలెం సచివాలయంలో సోమవారం సాయంత్రం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలో ప్రజలకు సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపంలో రూ.12 కోట్ల లబ్ధి చేకూరిందని ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రత్నజ్యోతి, దామచర్ల అనిల్, దామచర్ల బుజ్జి, సచివాలయ కన్వీనర్లు వడ్డివేలు వెంకటేశ్వర్లు, అద్దంది దినేష్, గృహసారథులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

జరుగుమల్లి: మండల పరిధిలోని పైడిపాడు సచివాలయంలో వై ఏపీ నీడ్స జగన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గ్రామంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.18.92 కోట్లు ఖర్చు చేసినట్లు ఎంపీపీ బెల్లం నిర్మల, మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ తెలిపారు. జేసీఎస్ మండల కన్వీనర్ తాటికొండ రామచంద్రరావు, పైడిపాడు సర్పంచ్ నాగినేని భాస్కర చౌదరి, రెడ్డిపాలెం సర్పంచ్ సోము సరస్వతి, ఏఎంసీ డైరెక్టర్ పల్లాల శివకోటిరెడ్డి, గ్రామ పంచాయతీ నోడల్ అధికారి ఎం.అంజలీదేవి, సచివాలయ కార్యదర్శి జె.రవి బాబు పాల్గొన్నారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని నేతివారిపాలెం గ్రామ సచివాలయంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పథకాల లబ్ధిని తెలిపే పట్టికను ఎంపీడీఓ రమణమూర్తి ఆవిష్కరించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. గ్రామ సచివాలయం పరిధిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు రూ.21.40 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించారు. సర్పంచ్ దేపూరి ప్రసన్న, పంచాయతీ కార్యదర్శి అంకయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు దివి శ్రీనివాసరావు, పర్చూరి శ్రీను పాల్గొన్నారు.

సింగరాయకొండ: మండలంలోని మూలగుంటపాడు-1 గ్రామ సచివాలయం పరిధిలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచావాలయం పరిధిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు రూ.17 కోట్లు ఖర్చు చేసినట్లు వైస్ ఎంపీపీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతరం వైఎస్సార్ సీపీ జెండా ఆవిష్కరించారు. ఎంపీటీసీ అంబటి ప్రసాద్, మాజీ ఉప సర్పంచ్ ముళ్లపూడి సత్యన్నారాయణ, గ్రామ సచివాలయ కన్వీనర్లు మాలె ప్రకాష్‌రెడ్డి, దామవరపు సంధ్య, కుమార్, గుప్తా పాల్గొన్నారు.

పొన్నలూరు: మండలంలోని పైరెడ్డిపాలెం సచివాలయం పరిధిలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పైరెడ్డిపాలెం సచివాలయం పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం రూ.15.22 కోట్లతో సంక్షేమ, అభివృద్ధి పనులు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వల్లపోలు బాలకోటిరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, సర్పంచ్ కర్నా సావిత్రమ్మ, కర్నా మస్తాన్‌రెడ్డి, నగిలి శ్రీనివాసులురెడ్డి, సన్నపురెడ్డి మాలకొండయ్య, మూలే కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి: మండలంలోని ధర్మవరం గ్రామంలో సోమవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయం పరిధిలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం రూ.15 కోట్లు ఖర్చు చేసిందని ఇన్‌చార్జి ఎంపీడీఓ సాంబశివరావు తెలిపారు. సంక్షేమ లబ్ధి బోర్డు ఆవిష్కరణలో సర్పంచ్ గంగిరెడ్డి రమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఆదినారాయణ, సచివాలయ సిబ్బంది, నాయకులు గంగిరెడ్డి నాసరయ్య, గోపిరెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పీసీపల్లి: పేదల కష్టం తెలిసిన వ్యక్తి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంగళాయపల్లి సచివాలయం లో వైఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. జేసీఎస్ మండల కన్వీనర్ శీలం సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ పోలు జయరారెడ్డి, కరణం మహాలక్ష్మయ్య, అత్యాల హనోకు తదితరులు పాల్గొన్నారు.

పామూరు: అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని ఎంపీపీ గంగసాని లక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. మండలంలోని రావిగుంటపల్లె సచివాలయ పరిధిలో ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం సర్పంచ్ పైడాల భారతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈఓఆర్డీ శ్రీనివాసులు, పైడాల వెంకటరెడ్డి కోఆప్షన్ నాయబ్‌రరసూల్, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం



దివ్యాంగురాలికి ట్రైసైకిల్ అందిస్తున్న వరికూటి అశోక్‌బాబు

టంగుటూరు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం దివ్యాంగులకు అండగా నిలుస్తోందని ఆ పార్టీ కొండపి నియోజవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు పేర్కొన్నారు. జరుగుమల్లి మండలం పీరాపురం గ్రామానికి చెందిన ముప్పాల కృష్ణమ్మ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో తన కాలు కోల్పోయారు. ఆమె నడవలేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని స్థానిక నాయకులు అశోక్‌బాబు దృష్టికి తీసుకొచ్చారు. ఈ మేరకు జిల్లా అధికారులు మంజూరు చేసిన ట్రైసైకిల్‌ను సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో అశోక్‌బాబు అందజేశారు. దివ్యాంగులకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు మూడు చక్రాల మోటారు వాహనాలు ఉచితంగా పంపిణీ చేసిందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు, మండల జేసీఎస్ కన్వీనర్ చింతపల్లి హరిబాబు, మండల పార్టీ అధ్యక్షులు మల్లవరపు రాఘవరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు బీసీడి ఉదయకుమార్, మన్నం వెంకయ్య, జిల్లా దివ్యాంగుల యూనియన్ అధ్యక్షుడు పసుమర్తి రాజేష్, కొండపి ఏఎంసీ డైరెక్టర్ టంగుటూరి రామకృష్ణ, కసుకుర్తి నవీన్, అనీల్‌రెడ్డి, సురేంద్ర, సత్యనారాయణరాజు, పసుమర్తి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన పక్కాగా చేపట్టాలి



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ సుకుమార్

వెలిగండ్ల: సమగ్ర కులగణన ద్వారా అన్ని వర్గాల అభ్యున్నతికి బాటలు వేయాలన్న తలంపుతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపీడీఓ టి.సుకుమార్, తహసీల్దార్ ఎస్ వాసు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కులగణన కార్యక్రమంపై వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ టి.సుకుమార్ మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ నుంచి అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న గ్రామాల్లో వారం రోజుల పాటు కులగణన కార్యక్రమం పక్కాగా, పారదర్శకంగా నిర్వహించాలన్నారు. సచివాలయం ఉద్యోగి, వలంటీర్ కలిసి ఇంటింటి సర్వే కచ్చితంగా నిర్వహించాలి. సర్వే ప్రారంభం నుంచి పూర్తయ్యే వరకు ఒకే మొబైల్ ఫోన్ వినియోగించాలన్నారు. వలంటీర్లకు, సచివాలయ ఉద్యోగికి ఇచ్చిన మొబైల్ అప్లికేషన్‌లో స్క్రీన్ షాట్లు, రికార్డింగ్‌లు అనుమతించమన్నారు. ఈకేవైసీకి లోబడి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయాలని సూచించారు.

నిష్పక్షపాతంగా కుల గణన

జరుగుమల్లి: సచివాలయ సిబ్బంది, వలంటీర్లు క్షేత్ర స్థాయిలో ప్రతి ఇంటికీ వెళ్లి కుల గణనను నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఎంపీడీఓ కె.జలజాక్షి తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కుల గణనపై సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఎంపీడీఓ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కులగణన చేపట్టిందని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రతి సచివాలయం పరిధిలో వారం రోజులపాటు కుల గణన చేపట్టాలని స్పష్టం చేశారు. మండల పరిధిలోని ప్రతి ఒక్కరూ కుల గణన సర్వేకు సహకరించాలని కోరారు. ఏఓ.పి.రామకృష్ణ, ఆర్.బి.సుధీర్, ఏఎస్ఓ సుబ్రహ్మణ్యం, సచివాలయ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కుల గణనపై అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దార్ పుల్లారావు, ఏఓ గోపి క్రిష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు జ్ఞాన సంపదలు



బహుమతులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ నిర్మల

కనిగిరి రూరల్: గ్రంథాలయాలు విజ్ఞాన సంపదలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమ సభ గ్రంథపాలకుడు ఎస్కే షరీఫ్ అహ్మద్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ పుస్తకాలను చదవడం ద్వారా ఎంతో జ్ఞానవంతులుగా తయారువుతారన్నారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాల్లోనే విలువైన విజ్ఞానం లభిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ పుస్తకాలను చదువుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు, ధృవీకరణ పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో జేవీవీ జాతియ కార్యదర్శి ఎస్కే గయాజ్, గోపాలకృష్ణారెడ్డి, జేపీ తదితరులు పాల్గొన్నారు.

వెలిగండ్ల: గ్రంథాలయాలు విజ్ఞానాన్ని పెంపొందిస్తాయని ఎంఈఓ దాసుప్రసాద్, డి.రామిరెడ్డి అన్నారు. 56వ గ్రంథాలయ వారోత్సవాల్లో సోమవారం స్థానిక కస్తూరిబా పాఠశాలలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఎంఈఓలు దాసు ప్రసాద్, డి.రామిరెడ్డి, కస్తూరిబా ఎస్ఓ సుశీల, పాఠశాల కమిటీ చైర్మన్ గోపాలరెడ్డిని గ్రంథపాలకుడు ఆళ్ల భాస్కర్‌రావు ఘనంగా సన్మానించారు.

గ్రంథాలయాలతో బంగారు భవిత

కొండపి(సింగరాయకొండ): గ్రంథాలయాలు విద్యార్థుల బంగారు భవితకు మార్గదర్శకాలని ఎంఈఓ-1 కె.సురేఖ పేర్కొన్నారు. 56వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు సందర్భంగా కొండపి ఎంఈఓ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంఈఓ-2 పి.రామారావు, గ్రంథపాలకుడు బి.కోటేశ్వరరావు, హెచ్ఎం సీహెచ్ సుబ్బారావు, టీఎస్ ప్రసాద్, సీహెచ్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన గనులు

జరుగుమల్లి: గ్రంథాలయాలు విజ్ఞాన గనులని, ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదివి విజ్ఞానాన్ని సముపార్జించుకోవాలని ఎంపీపీ బెల్లం నిర్మల పేర్కొన్నారు. సోమవారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సందర్భంగా జరుగుమల్లిలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఆటల పోటీల్లో విజేతలకు ఎంపీపీ బహుమతులు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ, గ్రంథపాలకురాలు లక్ష్మీ నరసమ్మ, వైఎస్సార్ సీపీ నాయకుడు దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పులి భిక్షాలు, ఉపాధ్యాయులు ఎస్‌టీ ప్రసాద్, సునీత, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

టంగుటూరు: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులుకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు సోమవారం స్థానిక గ్రంథాలయంలో వైఎస్సార్ టీఎఫ్ నాయకుడు సూదనగుంట వెంకటస్వామి చేతుల మీదుగా బహుమతులు అందించారు. 40 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏఎస్సై శ్రీధర్ గ్రంథాలయ సభ్యత్వ రుసుం చెల్లించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ వర్ధనరాజు, పాఠకులు, ఉపధ్యాయులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల పంపిణీ

కనిగిరి రూరల్: ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉన్నత సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక ఏడవ సచివాలయంలోని కాశిరెడ్డి నగర్‌లో సోమవారం ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులను పంపిణీ చేశారు.

మహాప్రాకార నిర్మాణానికి విరాళం

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయస్వామి ఆలయం మహాప్రాకార గుంటూరుజిల్లా పెదకాకాని మండలం అగత్తవరప్పాడు గ్రామానికి చెందిన ఏలూరి నాగేశ్వరరావు, నారాయణమ్మలు విరాళం రు.1,00,116లను దేవస్థాన చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈఓ జి.రమణారెడ్డిలకు అందజేశారు.

ఉపాధి పనులపై గ్రామసభలు

హనుమంతునిపాడు: మండలంలో వచ్చే ఆర్థిక సంవత్సరం నిర్వహించే జాతీయ గ్రామీణ ఉపాధి నిధుల ద్వారా గ్రామాల్లో చేపట్టనున్న పనులపై సోమవారం తిమ్మారెడ్డిపల్లి, గ్రామసభను నిర్వహించి అవగాహన కల్పించారు.

విధిగా నిబంధనలు పాటించాలి

పామూరు: చిల్డ్రన్స్‌హోం నిర్వహణలో నిర్వాహకులు విధిగా నిబంధనలు పాటించాలని బాలల సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ వేము రామాంజనేయులు అన్నారు. పామూరులో నిర్వహిస్తున్న చిల్డ్రన్స్‌హోంను సోమవారం హోం రెన్యువల్ నిమిత్తం తనిఖీచేశారు. ఈసందర్భంగా రికార్డులను పరిశీలించారు. హోంలో అన్ని వసతుల లోటుపాట్లు లేకుండా చూడాలని సూచించారు. జిల్లా పర్యవేక్షణాధికారి బాల ప్రభాకర్, డీసీపీఓ ప్రమోద్‌కుమార్, ఐసీడీఎస్ కనిగిరి సీడీపీఓ సరోజిని, అనిత, హోం నిర్వాహకులు నూనె వేణిప్రసాద్, సూపర్‌వైజర్లు గోళ్ల పద్మజ, పార్వతి ఉన్నారు.

మారుమోగిన శివనామం



జమ్ములపాలెంలో ప్రత్యేక అలంకరణలో కాశీవిశ్వేశ్వరుడు



పూజలో పాల్గొన్న ఏఎస్పీ లక్ష్మీనారాయణ దంపతులు

టంగుటూరు: కార్తీక సోమవారం సందర్భంగా కొండపి నియోజకవర్గంలోని శివాలయాలు శివ నామ స్మరణతో మారుమోగాయి. టంగుటూరు మండలంలోని అన్ని గ్రామాల శివాలయాల్లో శివ నామ స్మరణతో మారుమొగాయి, తెల్లవారుజామున నుంచే మహిళలు ఆలయాలకు చేరుకుని కార్తీక దీపాలు వెలిగించారు. జమ్ములపాలెం గ్రామంలోని పంచముఖేశ్వర స్వామి 1116 శివలింగాల ఆలయంలో ఎడిషనల్, లక్ష్మీలక్ష్మినారాయణ, సతీమణి, భక్తులు పూజలు చేశారు. భభక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పసుకుదురు గ్రామంలోని పురాతన శివాలయం, జమ్ములపాలెంలోని అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేరాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సింగరాయకొండ: మండలంలోని పాకలలో రామలింగేశ్వర ఆలయంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. మహిళలు ఆలయంలోని ఉసిరి చెట్టు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. శానంపూడి, సోమరాజుపల్లి, కలికవాయ, పాతసింగరాయకొండ పంచాయతీ అయ్యప్పనగర్‌లోని అయ్యప్పస్వామి దేవస్థానం, రైల్వేస్టేషన్ రోడ్డులోని చెట్టుమహాలక్ష్మమ్మ దేవస్థానంలో శివలింగానికి అభిషేక పూజలు చేశారు.

కొండపి(సింగరాయకొండ): కొండపి మండలంలోని కె.ఉప్పలపాడులో మల్లికార్జునస్వామి ఆలయంలో సైకత శివలింగాన్ని పూలతో ప్రత్యేకంగా అలంకరించి అభిషేక పూజలు నిర్వహించారు. కొండపి శివాలయంలో మహిళలు కార్తీక దీపాలు వెలగించి స్వామివారిని దర్శించుకున్నారు.

భక్తిశ్రద్ధలతో కార్తీక సోమవార పూజలు

పామూరు: కార్తీకమాసం మొదటి సోమవారం వేడుకలను భక్తులు ఘనంగా నిర్వహించారు. స్థానిక వల్లీసమేత భుజంగేశ్వరస్వామి ఆలయంలో భుజంగేశ్వరస్వామికి అర్చకులు శివప్రసాద్ ఏకాదశ రుద్రాభిషేకం, వల్లీ అమ్మవారికి కుంకుమపూజ నిర్వహించగా మహిళలు కార్తీకదీపాలు వెలిగించారు. మదన వేణుగోపాలస్వామి, వరదరాజస్వామి, రమాసమేత వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయం, అయ్యప్ప ఆలయంతోపాటు సహస్రలింగేశ్వరస్వామి, అష్టాదశ శక్తిపీఠం, ద్వాదశజ్యోతిర్లింగాల ఆలయం, బొట్లగూడూరులోని కామాక్షీసమేత రామలింగేశ్వరస్వామి, దాదిరెడ్డిపల్లెలోని పార్వతీ సమేత నీలకంఠేశ్వరస్వామి, పడమటి కట్టకిందపల్లెలోని శ్యామలా కామాక్షి సమేత మల్లేశ్వర స్వామి, మోపాడు పంచాయతీ పరిధిలోని గొందిమల్లేశ్వరస్వామి, అనుమునిగిరి శివరామ బ్రహ్మక్షేత్ర ఆలయాల్లో పూజలు చేశారు.

పీసీపల్లి: కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని మండలంలోని అన్ని శైవ క్షేత్రాలు కిటకిటలాడాయి. పెదయిర్లపాడులో వెలసిన మల్లేశ్వర స్వామి దేవస్థానంలో మాలధారులకు మధ్యాహ్నం అన్నసంతర్పణ చేశారు.

కనిగిరి రూరల్: కార్తీక మాసం సందర్భంగా కార్తీక సోమవారం వేడుకలను కనిగిరిలో ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పట్టణంతో పాటు, వివిధ మండలాల్లో ఉన్న ఆలయాల్లో విశిష్ట పూజలు జరిగాయి. పట్టణంలోని షిర్డీ సాయి బాబా దేవస్థానంలో భవాని శంకర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.



పామూరు భుజంగేశ్వర ఆలయంలో కార్తీక దీపాలు వెలిగిస్తున్న భక్తులు